## రాష్ట్ర అవతరణ దినోత్సవాలను విజయవంతం చేయాలి : ఎంపిపి



మాట్లాడుతున్న రజిత

**మేడ్చల్, మే 24. ప్రభాతవార్త :** జూన్ 2 నుంచే నిర్వహించే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని మేడ్చల్ ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండల పరిషత్ కార్యాల యంలో జూన్ 2 నుండి 22 వ తేది వరకు నిర్వహిం చాల్సిన కార్యక్రమాలపై బుధవారం ఎంపిపి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 21 రోజుల పాటు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రోజు చేపట్టాల్సిన మార్గదర్శకాలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా పెద్ద ఎత్తున చేపడు తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రశాళిక బద్దంగా జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేసి విజయవంతం చేయలన్నారు. జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, ఎంపిడిఓ పద్మావతి, వైస్ ఎంపీపీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మెన్‌ను కలిసిన డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి

**శంకర్‌పల్లి, మే 24. ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాక్ ్ఫబోర్డు చైర్మెన్ ఖాదర్‌పాషాను శంకర్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ కె.రాజశేఖర్‌రెడ్డి బుధవారం ఆంధ్రప్రదేశ్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచా ్ఛన్ని అందజేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎంతో బాగున్నా యన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టిన పథకాలను తీసుకురావాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో కూడా జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జంగయ్య ఉన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ ్ఫ బోర్డు చైర్మెన్‌ను కలిసి పుష్పగుచ్ఛ అందిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

# రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

**వికారాబాద్, మే 24, ప్రభాతవార్త:** రైతు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పౌర సరఫరాల కమిషనర్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొ ంగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్ లతో కలిసి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ంచి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని, రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొ ంగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. గత సంవత్సరంలో 4.5 లక్షల రైతుల నుంచి 28 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం మే 23 నాటికి 6.4 లక్షల రైతుల నుంచి 38 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. గత సంవత్సరం కంటే అధికంగా 450 కొ ంగోలు కేంద్రాలు ప్రారంభించామని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్ట పోవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలలో రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడికి స్థల సమస్య ఉందని, దీనివల్ల లారీల మూమెంట్, మిల్లు ల వద్ద ధాన్యం తూకం ఆలస్యం అవుతుందని, దీనిని నివారిం చేం దుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని, కొను గోలు చేసిన ధాన్యాన్ని గోడౌన్లో భద్రపరచాలని సూచించారు. జిల్లా లో గోడౌన్ ల ం గుర్తించాలని మంత్రి ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద లోడింగ్, అన్లోడింగ్ సమస్య రాకుండా అధిక సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాల వారీగా అవసరమైతే లారీల సంఖ్య ం పెంచాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం తూకం సమస్య రాకుండా అలాట్ చేసిన రైస్ మిల్లులు తప్పనిసరిగా ధాన్యం దిగుమతి చేసుకునేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నామని, రైస్ మిల్లుల వద్ద స్థల సమస్య ఉంటే ప్రత్యామ్నాయ స్థలాల ఎంపిక చేపడుతామని, ప్రస్తుతానికి రైస్ మిల్లుల వద్ద అందుబాటులో ఉన్న స్థలంలో దాన్యం దించుకునేందుకు తగు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, లక్ష్యానికి అ ంగుణంగా ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో కనీసం మూడు చొప్పున తూకం యంత్రాల ం ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైనంత హమాలీలను పెంచుకొని మూడు టీంలుగా ఏర్పాటు చేసి, వచ్చిన ధాన్యాన్ని వె ంవెంటనే వాహనాల ద్వారా తరలించాలని సూచించారు. ధాన్యం సేకరణకు అ ంగుణంగా ప్రతిరోజు కనీసం 320 ట్రాన్స్ పోర్ట్ వాహనాలను విని యోగించాలని, 15 రోజులపాటు జిల్లాలోని అన్ని ట్రాన్స్ పోర్ట్ వాహనాలను సమకూర్చుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని తరలించాలన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, డీఆర్‌డీఓ






వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్,పాల్గొన్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

## రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి : కలెక్టర్

**వికారాబాద్, మే 24, ప్రభాతవార్త:** సీఎం కప్ 2023 రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవనంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా ం అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచాలని అందరూ అంటుంటారని, రాబోవు రోజులలో తప్పకుండా కృషి చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా జిల్లాలో మూడు రోజుల పాటు మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరిగిందని, ఇందులో గెలుపొందిన క్రీడాకారులతో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఆటల పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సీఎం కప్ పోటీలలో పాల్గొనున్నందున, జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభను కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడలతోపాటు జూన్ 2నుండి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకో బోతున్నామని, 21 రోజుల పాటు గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయిలో 10 సంవత్సరాల అబివృద్ధిపై ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ముందుకు సాగుదాం అన్నారు. అనంతరం వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్ మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, ఎంపీపీ చంద్రకళ, దళిత ఉత్సవాల కమిటీ మాజీ అధ్యక్షులు రాజలింగం, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి హ ంమంత్ రావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, వె ంకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, వికారాబాద్ ఎంపీడీఓ సత్తయ్య, సీఎం కప్ క్రీడల చైర్మన్ మహమ్మద్ ఖాజా, కన్వీనర్ వినోద్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సింలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# టిక్కెట్టు నాకే... గెలుపు నాదే..



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

### వసలవాదులను ప్రజలే తిరస్కరిస్తారు

### తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను అదరగొడతాం

### ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

**తాండూరు, మే 24, ప్రభాతవార్త :** తాండూరు ఎమ్మెల్యేగా టిక్కెట్టు నాకే వస్తుందని.. నేనే బరిలో ఉంటానని.. గెలుపు కూడా నాదే అంటూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో తాండూరు నుండి ఎమ్మెల్యేగా తానే బరిలో ఉంటానని చెప్పుకొచ్చారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా పోటీ చేసేందకు తనకే అవకాశం ఇస్తారని, తాండూరు ప్రాంత ప్రజలు, నాయకులు తనవైపే ఉన్నారని, సర్వేలు కూడా అనుకూలంగా ఉన్నాయని అన్నారు. మంత్రిగా ఉన్న సమయంలోనే తాండూరు ప్రాంతానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకు రావడం జరిగిందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. మంత్రిగా ఉన్న సమయంలో తాండూరు ప్రాంత అభివృద్ధికి ఎంత కృషి చేశానో ప్రజలకు తెలుసని చెప్పుకొచ్చారు. ఇటీవల కొంత మంది తనపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారికి ధీటుగా బదులిస్తామని చెప్పారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న వలసదారులను ప్రజలే తిరస్కరిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న దశాబ్ది ఉత్సవాలను తాండూరులో అదరగొట్టేలా నిర్వహిస్తామని తెలిపారు. తాండూరు నియోజకవర్గ స్థాయిలో ప్రతి మండలంలో, గ్రామంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేస్తామని అన్నారు. మరోవైపు ఈ నెల 25 నుండి నిర్వహించాలనుకున్న పల్లె పల్లెకు పట్నం కార్యక్రమాన్ని తాత్కాలికింగా వాయిదా వేస్తున్నట్లు ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దశాబ్ది ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని పల్లె పల్లెకు పట్నం కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. దశాబ్ది ఉత్సవాలు ముగిసిన అనంతరం పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, మాజీ డిసిసిబి చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ రావూఫ్, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ్ల నర్సింలు, వివిద మండలాల సీనియర్ నాయకులు సిద్రాల శ్రీనివాస్, అజయ్‌ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## జాబితా సవరణపై అఖిలపక్ష సమావేశం

**ఘట్‌కేసర్, మే 24, ప్రభాతవార్త:** ఓటర్ల జాబితా సవరణకు రాజకీయపార్టీలు సహకరించాలని తహశీల్దార్ ఎన్.విజయలక్ష్మి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ తహశీల్ కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణపై రాజకీయపార్టీల ప్రతినిధులు, బిఎల్ఓలతో సమావేశ ం నిర్వహించారు. ఈసందర్భంగా వచ్చే సాధారణ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలో సవరణలపై చర్చించారు. డబుల్‌ఓట్లు, మరణించిన వారి ఓట్ల తొలగింపు, పోలింగ్‌బూత్ ఎజెంట్ల నియామకం తదితర అంశాలపై తహశీల్దార్ విజయలక్ష్మి నాయకుల అభిప్రాయాల ను సేకరించారు. గ్రామాల్లో బీఎల్‌ఓల వివరాలు, ఓటర్ల జాబితా సవరణపై నాయకులు పలు సూచ నలు, సలహాలు అందించాలని ఆమె కోరారు. నాయబ్ తహశీల్దార్ భాస్కర్‌రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబురావుగౌడ్, మండల బిజెపి ప్రధానకార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, చౌదరి గూడ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అంజనేయులు గౌడ్, రెవెన్యూ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణ

**శామీర్‌పేట, మే 24, ప్రభాతవార్త** టిఎస్ ఆర్టీసి హకీంపేట్ డిపో లాజిస్టిక్ కార్గోలో ఔట్‌సోర్సింగ్ కింద పనిచేయటానికి ఆసక్తి ఉన్న వారి నుంచి ధరఖాస్తులను కోరుతున్నట్లు హకీంపేట్ ఆర్టీసి డిపో అధికారులు పేర్కొన్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ ఆర్టీసి డిపోలో లాజిస్టిక్ కార్గోలో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేయటానికి ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హతలు పదవతరగతి ఫెయిల్ లేదా పాస్ అయినవారు, వయస్సు 18నుంచి 40ఏళ్ల మధ్య వయస్సు కల్గి ఉండాలని, వేతనం రోజుకు 700రూపాయల చొప్పున నెలకు 21వేల రూపాయలు చెల్లించనున్నట్లు వివరించారు. ఆధార్‌కార్డుతో పాటు స్టడీ సర్టిఫికెట్, రెండు పాస్‌ఫోటో సైజ్ ఫోటోలు ధరఖాస్తుతో పాటు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పోస్టులు 30ఉన్నట్లు, ఆసక్తి ఉన్న వారు వెంటనే హకీంపేట్ ఆర్టీసి డిపోలో దరఖాస్తులు అందజేయాలని సంబంధిత అధికారులు సూచించారు. వివరాలకు ఫోన్‌నెంబర్లు 7382839566, 9154298832, 80087 36888లలో సంప్రదించవచ్చని సంబంధిత



ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా సన్మానం పొందుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

## కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభీక్షం : ఎమ్మెల్సీ

**ఆమనగల్లు, మే24, ప్రభాతవార్త:** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అనతికాలంలోనే అన్ని రంగాలు ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభీక్షంగా విరజిల్లుతూ దేశానికే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని ఆయన అన్నారు. బుధవారంవారం ఆమనగల్లు పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీమణికంఠ ఫ్లెక్సీ బ్యానర్ ప్రింటింగ్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కసిరెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సుపరిపాలనను దేశప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి దేశంలో ప్రజాధరణ లభిస్తుందని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 10ఏళ్ళు కావస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తుందని, అందులో ప్రజలంతా పాలుపంచుకోవాలన్నారు. పంచాయతీలకు రావలసిన నిధులు ఏకకాలంలో విడుదల చేయడంతో గ్రామాలలో అభివృద్ధి బాటలో పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితోనే రాష్ట్రంలో విద్య, వైద్య, సాగు, ఉపాధి రంగాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. విపక్షాలు ఎన్ని కుట్రలకు ప్రయత్నాలు చేస్తున్న ప్రజలు విశ్వసించే పరిస్థితులలో లేరని ఎమ్మెల్సీ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కెఎన్ఆర్ యువసేన ప్రతినిధులు అవ్వారి శివలింగం, గాజుల శ్రీను, నేనావత్ విజయ్, ప్రొప్రైటర్ ప్రకాష్‌గౌడ్, విజయ్‌రాథోడ్, పూసలి పరమేశ్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రీక్ ఖాయం



విలేకరులతో మాట్లాడుతున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి

**ఆమగనల్లు, మే24,ప్రభాతవార్త:** ప్రత్యేక రాష్ట్రంలో దశాబ్ద కాలంగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సుస్థిర పాలన విశేషమైన ప్రజాదరణను పొందుతుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గోలీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలో పార్టీలకతీతంగా ప్రజలు లబ్ది పొందుతున్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వ పనితీరుపై ప్రజలలో ఏర్పడిన నమ్మకంతో వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ వరుసగా విజయం సాధించి హ్యాట్రీక్ నమోదు చేసి రికార్డు సృష్టిస్తుందని గోలి ధీమా వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణంలో బుధవారం గోలి శ్రీనివాస్‌రెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలకు పాల్పడుతున్నా ప్రజలు విశ్వసించే స్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో ఎన్నో చారిత్రాత్మకమైన పథకాలు అమలు జరుగుతున్నాయని ప్రతి గడపకు బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు ఏదో ఒక రూపంలో లబ్దిదారులకు చేరుతున్నాయని గోలి తెలిపారు. విపక్షాలు ఏకమైనా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని ఓడించలేవని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలు రాష్ట్రంలో ఎలాంటి ప్రభావం చూపవని, ప్రజాధరణ కల్గిన బీఆర్ఎస్ పార్టీని ఢీ కొట్టే సత్తా రాష్ట్రంలో ఏపార్టీకీ లేవన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జహంగీర్, నాగులునాయక్, తలకొండపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, నాగిళ్ళ తిరుపతయ్య, చలిచీమల సతీష్, సుమన్‌నాయక్, బన్నె శేఖర్, గుజ్జరి గోపి, శివ, హర్ష, కళ్యాణ్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నుంచి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి

### -కాంగ్రెస్‌పార్టీ ధర్నా..మంత్రిపై వజ్రేశ్ ఆగ్రహం
### -ధాన్యం సేకరణ చేయకుంటే అమరణదీక్ష

**ఘట్‌కేసర్, మే 24, ప్రభాతవార్త:** రైతుల సమస్యలపై మంత్రి మల్లారెడ్డి కల్లబొల్లి మాటలు చెబుతూ మోసం చేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో బుధవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కర్రె రాజేశ్ ఆధ్వర్యంలో ధరా ్న నిర్వహించారు. ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు తీవ్ర జాప్యం చేయడాన్ని నిరసిస్తూ నాయకులు ఇక్కడ ఎండలో బైఠాయించి ఆందోళన చేశారు. ఈసందర్భంగా మేడ్చల్ సమన్వయకర్త వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ 120 మంది రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఎండలో కల్లాం చేసి అమ్మడానికి రైతులు ధాన్యం సిద్దం చేసినప్పటికి టోకెన్లు ఇచ్చి లిఫ్ట్ చేయకుండా అలసత్వం ప్రదర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. 20 రోజుల నుంచి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వర ్షం వస్తే తడిసిపోయే ఆస్కా రముందని తేమ, తాలు పేరుతో అధికారులు ధాన్యం సక్రమంగా సేకరించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి మల్లారెడ్డి ఇక్కడికి వచ్చి రైతుల సమస్యలు తెలుసుకోవాలని 4 రోజుల్లో ధాన్యం కొనుగోలు చేయకుండా ఇక్కడే అమరణనిరాహారదీక్ష చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఏఈఓ సురేశ్‌రెడ్డిని అడిగి ధాన్యం సేకరణ, టోకెన్లు, కొనుగోలుపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రైతుల కల్లాంలో ధాన్యం తుర్పారబట్టి తాలును పరిశీలించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షు లు వేముల మహేశ్‌గౌడ్, వైస్ ఎంపిపి కర్రె జంగమ్మ, సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, ఎంపిటిసి గట్టగళ్ల రవి, లీగల్‌సెల్ నాయకులు పాలడుగు అమరేందర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబురావుగౌడ్, ఎస్‌టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్, బిబ్లాక్ ఎస్‌సీ సెల్ అధ్యక్షులు కుర్రి మహేశ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు మెట్టు రమేశ్, కిసాన్‌సెల్ అధ్యక్షులు బొంత రాజిరెడ్డి, సహకార సంఘం డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కు మార్‌రెడ్డి, మాజీ డైరక్టర్లు గాయరు విశ్వనాధం, జవాజి సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్, గ్రామకమిటీ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్, గంగి శంకర్, సల్మాన్‌ఖాన్, శంకర్, ప్రసాద్, మాజీ అధ్యక్షులు బండ్లగూడెం అనిల్‌కుమార్‌గౌడ్, మెట్టు నర్సిం హ్మా, వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, మంచాల సుధాకర్, మాజీ వార్డుసభ్యులు పసులాది నర్సింగ్‌రావు, నాయకులు బింగి రాజేం దర్‌గౌడ్, పులకంటి రాజశేఖర్‌రెడ్డి, కంచర్ల వెంకట్‌రెడ్డి, ఓంప్రకాష్,



ఎదులాబాద్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద బైఠాయించి ధరా ్న చేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ తదితరులు

## వరుస చోరీలతో ప్రజల భయాందోళన

### -తాళం వేసిన ఇళ్లలో బంగారం, నగదు అపహరణ

**ఘట్‌కేసర్, మే 24, ప్రభాతవార్త:** వరుస చోరీలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. ఇంటి తాళాలను పరికరాలతో తొలగించి బీరువాలలో ఉన్న బంగారు, వెండి అభరణాలు, నగదును దోచుకెళ్తున్నారు. ఘట్‌కేసర్‌లో ద్వారకానగర్‌లో గత నెల 7వ తేదీన పట్టపగలే తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ చేసి రూ.9.50 లక్షలు, 21 తులాల బంగారం ఎత్తుకెళ్లిన ఘటన మరువకముందే మరోక రెండు ఇళ్లలో దొంగలు పడ్డారు. తాజాగా ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని వెంకటసాయి నగర్ పేజ్-1 కాలనీలోని రెండు ఇళ్లలో దుండగులు దొంగతనం చేశారు. రెండు ఇళ్లకు తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లగా ఆదివారం రాత్రి గుర్తుతెలియని దొంగలు తాళాలు తొలగించి చోరీకి పాల్పడ్డారు. శ్రీనివాస్ చారీ ఆదివారం తన కుటుంసభ్యులతో కలిసి హుజురాబాద్‌కు వెళ్లగా తన కుమారుడు నవీన్‌చారీ నగరంలో ఉండగా ఉద్యోగానికి వెళ్లారు. సోమవారం ఇంటి తలుపు తెరచి ఉండటంతో స్థానికులు పోన్ చేసి తెలియజేయగా వచ్చి చూసే సరికి ఇంటితాళం లేదని లోపల బీరువాలో వస్తువులను చిందరవందరగా పడేసి ఉండటంతో ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు చేరుకొని వివరాలు సేకరించారు. బీరువాలో ఉన్న 7 తులాల బంగారు అభరణాలు, రూ.1.50 లక్షలు నగదు, 50 తులాల వెండి వస్తువులు దొంగలు ఎత్తుకుపోయారని ఫిర్యాదు చేశారు. ఇదే కాలనీలో ఉంటున్న కె.కనకయ్య ఇంట్లో తాళం విరగ్గొట్టి చోరీకి ప్పాడ్డారు. ఇంట్లోని బీరువాలో ఉన్న రూ.15,000 నగదు, వన్‌ప్లస్ మొబైల్‌ఫోన్, అరతులం బంగారు కమ్మలు, 5 తులాల వెండి పట్టాలు దొంగలు అపహరించుకుపోయారు. ఈమేరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని క్లూస్ టీం ద్వారా దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీలు జరుగుతుండటంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నా రు. పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి రాత్రి పూట పట్రోలింగ్ నిర్వహించాలని కాలనీ నాయకులు పార్థీవరెడ్డి కోరారు.



బీరువాలో వస్తువులను చిందరవందరగా వేసిన దృశ్యం


దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

## నకిలీ విత్తనాలు, పురుగుమందులను విక్రయిస్తే కఠిన చర్యలు : ఎఓ పద్మావతి,ఎస్ఐ శంకర్

**బొంరాస్‌పేట్,మే24,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని ఎరువులు,విత్తనాల దుకాణాలకు బుదవారం నాడు మండల వ్యవసాయ అదికారి పద్మావతి,ఎస్ఐ శంకర్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాదారులు నకిలీ ఎరువులు,విత్తనాలను రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.రైతులు దుకాణములలో విత్తనాలు కొనేముందు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, వాటిని పంటకాలం ముగిసేవరకు భద్రపరుచుకోవాలని సూచించారు. గ్రామాలలో లైసెన్స్ లేకుండా విత్తనాలు,పురుగు మందులను విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ స్వాతి,దుకాణాల యాజమానులు శ్రావణ్‌గౌడ్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షున్ని పరామర్శించిన తిరుపతిరెడ్డి


పరామర్శిస్తున్న తిరుపతిరెడ్డి

**బొంరాస్‌పేట్,మే24,ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తిరుపతిరెడ్డి బొంరాస్‌పేట్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నర్సిములు గౌడ్‌ను పరామర్శించారు.ఇటీవల హైదరాబాద్‌లో కాలుకు సర్జరీ చేయించుకున్న అయన ఇంటికి చేరుకున్న నర్సిములు గౌడ్‌ను అయన పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జయకృష్ణ, రాజేష్‌రెడ్డి, అంజిల్‌రెడ్డి,రాంరెడ్డి, మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.

## వీధికుక్కల దాడిలో ఆవు దూడ మృతి


మృతి చెందిన ఆవు దూడ

**యాచారం, మే 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామానికి చెందిన వన్నవాడ రైతుకు చెందిన మూడేళ్ల ఆవు దూడపై వీధి కుక్కలు దాడి చేసి పీక్కు తిన్నాయి. గత కొద్ది రోజుల క్రితం గ్రామానికి చెందిన పుణ్యమూర్తి రాములుకు చెందిన గేదె దూడపై సైతం వీధి కుక్కలు దాడి చేసి చంపేసి పీక్కు తిన్న ఘటన మరువక ముందే వన్నవాడ ప్రభాకర్‌కు చెందిన ఆవు దూడపై వీధి కుక్కలు చేయడం భాదాకరం. విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గ్రామపంచాయితీ పాలకవర్గం దృష్టికి విషయాన్ని తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎంపీడీవో, ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వడగండ్ల వానకు నష్టపోయిన బాధితులకు వెంటనే నష్టపరిహారం అందించాలి


డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**యాచారం, మే 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో ఈ ఏడాది మార్చి 16వ తేదీన కురిసిన భారీ వడగండ్ల వానకు దాదాపు 460 రేకుల ఇళ్లు, పశువుల షెడ్లు ధ్వంసమైన నివాసం కోల్పోయిన భాదితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఎం మంతన్‌గౌరెల్లి గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, మాజీ ఎంపిటిసి తావునాయక్‌లు హాజరై మాట్లాడుతూ గ్రామంలో మార్చి 16న కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులకు ఇళ్లు, పశువుల షెడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని, నిత్యావసర సరుకులు, ఇంట్లోని టివి, ఫ్రిజ్ ఇతర సామాగ్రి ధ్వంసమయ్యాయన్నారు. భాదితులంతా లక్షల రూపాయలు నష్టాన్ని చవిచూశారని, వారంతా కూడా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారేనన్నారు. రేకుల ఇండ్లు ధ్వంసం అయిన సందర్భంగా పరిశీలించడానికి వచ్చిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఆర్డీవో, తహసీల్దార్‌లు నష్టపోయిన భాదితులను తక్షణమే ఆదుకుంటామని హామీ ఇచ్చారే తప్ప నేటి వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందలేదన్నారు. వర్షం కురుస్తే ఎక్కడ ఉండాలో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో భాదితులు ఉన్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన భాదితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని ప క్షంలో భాదితులను, ప్రజలను చైతన్యపరచి సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు చందు నాయక్, జంగయ్య, కర్నాటి పెద్దయ్యగౌడ్, దేవ్‌జి, మేడపల్లి నరసింహ, మదారి వెంకటేష్, నంద, మురళి, భాదితులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం కప్‌లో ఏబీఏ సత్తా


ప్రశంస పత్రాలు అందుకుంటున్న ఏబీఏ బ్యాడ్మింటన్ జట్టు

**ఆమనగల్లు, మే24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎంకప్ టోర్నీలో ఆమనగల్లు తరపున ఆమనగల్లు బ్యాడ్మింటన్ అసోషియేషన్ జట్టు పాల్గొన్నది. హైదరాబాద్ నగరంలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన టోర్నీకి జిల్లా నుండి 30 బ్యాడ్మింటన్ జట్లు పాల్గొనగా ఏబీఏ జట్టు పలు మ్యాచ్‌లు ఆడి సెమీఫైనల్ వరకు మంచి ప్రదర్శన ఇచ్చింది. సీఎం కప్ ఇంచార్జీ, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం బ్యాడ్మింటన్ కోచ్‌కిషోర్ ఆమనగల్లు టీం సభ్యులకు ప్రశంస పత్రాలు అందచేశారు.

### కప్‌ను కైవసం చేసుకున్న అనాహత్ సింగ్, సూరజ్‌చంద్

అరబిందో రియాల్టీ తెలంగాణ స్క్వాష్ ఓపెన్ టోర్నమెంట్ యొక్క రెండవ ఎడిషన్ ఐదు రోజులు స్క్వాష్ వేడుకలు చివరి మ్యాచ్‌లో ఉత్తమమైన వాటిని సేవ్ చేయడంతో ఫైనలిస్టులందరూ అద్భుతమైన ముగింపు వచ్చారు. చివరిలో ఒక ఆటగాడు విజయం సాధించడంతో మ్యాచ్‌లు తీవ్రంగా పోటీపడ్డాయి. బహుమతి పంపిణీ సందర్భంగా విజేత మరియు రన్నరప్‌లు మరియు ప్రముఖులను సత్కరించారు.


ఆసరా పెన్షన్ వస్తుందా? వస్తలేదా అని మహిళాను అడుతున్న ఎమ్మెల్యే

## సమస్యల పరిష్కారానికే శుభోదయం

**షాబాద్, మే 24. ప్రభాతవార్త :** గ్రామాల్లో ప్రజాసమస్యలు తెలుసుకుని వాటిని పరిషా ్కరానికే శుభోదయం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కక్కులూర్ గ్రామంలో పర్యటించి, గ్రా మంలో నెలకొన్న సమస్యలను పరిశీలించి, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో పోచమ్మ విగ్రహ ప్రతిషా ్ఠపన కార్యక్రమంలో పాల్గొ ్గన్నారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ.... కొన్ని చోట్ల విద్యుత్ ఉన్నాయని వాటిని త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెన్షన్లు రావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర ్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ చల్లా శేఖర్‌రెడ్డి, సర్పంచ్ భానూరి మమతజీవన్‌రెడ్డి, ఎంపీటీసీ మంగలి కరుణాకర్, నాయకులు నక్క శ్రీనివాస్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి,జీవన్‌రెడ్డి, ఎంపీడీవో అనురాధ, ఏఈలు శ్రీదివ్య, నరేందర్, శారధ, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## కన్నుల పండువగా శ్రీఆంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ఠాపన


స్వామివారి పూజలో పాల్గొన్న కొడంగల్ ఎమ్మెల్యే

**షాబాద్, మే 24. ప్రభాతవార్త :** మండల పరిధిలోని సంకేపల్లిగూడ గ్రామంలో శ్రీఆంజనేయస్వామి విగ్రహ, ధ్వజస్థంబ, నవగ్రహ, శివలింగ, గణపతి, బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం కన్నుల పండువగా జరిగాయి. మూర్తిహోమాలు, పూర్ణాహుతి, పారాయణాలు తదితర కార్యక్రమాలు వేదపండితులు జరిపించారు. అనంతరం గ్రామంలో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి నైవేధ్యం సమర్పించారు. కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి పామెన భీంభరత్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి దర్శన్, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, ఉపసర్పంచ్ రాజేందర్‌రెడ్డి, గ్రామస్థులు శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటయ్య, రంగారెడ్డి, బుచ్చయ్య, నర్సింలు, శ్రీశైలం, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యుత్ స్తంభాలు, తీగలు సరి చేయండి

**శంకర్‌పల్లి, మే 24. ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మండలంలోని మహాలింగాపురం గ్రామం నుంచి సంగడ బావులకు వెళ్లే రోడ్డులో విద్యుత్ వైర్లు క్రిందికి వేలాడడం, విద్యుత్ స్తంబాలు వంగిపోవడం వల్ల రైతులు తమ పొలాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈసందర్భంగా ఆ గ్రామ రైతులు మాట్లాడు తూ విద్యుత్ స్తంబాలు పూర్తిగా వంగిపోవడంతో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి అన్నారు. దీంతో ఎడ్లబండ్లలో వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విత్యుత్ తీగలు తలలకు తగిలే విధంగా ఉండడంతో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రైతులు తెలిపారు. ఈ విషయం పలుమార్లు విద్యుత్ అధికారులకు తెలిపిన ప్రయోజనం లేకుండా పోతున్నదని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే విద్యుత్ స్తంబాలు సరిచేసి, విద్యుత్ తీగలు తలలకు తగలకుండా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.


క్రిందికి వేలాడుతున్న విద్యుత్ స్తంభాలు, వైర్లు

## అయ్యప్పస్వామి నిర్మాణానికి మాశెట్టి రాఘవేందర్ విరాళం


దేవాలయానికి విరాళం అందజేస్తున్న మాశెట్టి రాఘవేందర్

**శంకర్‌పల్లి, మే 24. ప్రభాతవార్త :** శంకర్‌పల్లి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఅయ్యప్పస్వామి దేవాలయానికి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త మాశెట్టి రాఘవేందర్ కుటుంబ సభ్యులు బుధవారం దేవాలయ కమిటీ సభ్యులకు లక్ష 80వేలు విరాళంగా అందించారు. ఈసందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ.... దేవాలయానికి తనవంతు సహాయంగా అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సాతా ప్రవీణ్‌కుమార్, జూలకంటి పాండురంగారెడ్డి, జంగయ్య తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో మేరీ లైఫ్ కార్యక్రమం


సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో

**మొయినాబాద్, మే 24. ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో మేరీ లైఫ్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీడీపీవో శోభారాణి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నీటి పొదుపు వర్షం నీటి సేకరణ నీటి నిల్వలపై ఈకార్యక్రమానికి వచ్చిన వారికి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పూర్తిగా ప్లాస్టిక్‌ను అంతం చేసేంతవరకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకుని ముందుకు సాగాలన్నారు. ఎప్పటికప్పుడు మనం నివసిస్తున్నటువంటి గ్రామంలో కానీ మన ఇంటి చుట్టుపక్కల కానీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ప్రతిరోజు వారికి దగ్గరగా స్థానికంగా దొరికేటువంటి తాజా కూరగాయలు కొనుక్కొని వాడాలన్నారు. అదేవిధంగా ప్రతిపూట ఆకుకూరలు తినడం ఎంతో మంచిదని ఆరోగ్యానికి ఆకుకూరలను మించిన ఔషదం లేదన్నారు. అదేవిధంగా ప్రతిరోజు తీసుకునే ఆహారంతో పాటు చిరుధాన్యాలు ఎక్కువగా వాడాలన్నారు. ఈకార్యక్రమంలో సీడీపీవో శోభారాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.నాగమణి, హిమాయత్‌నగర్ అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, అయాలు తదితరులు ఉన్నారు.

## చెన్‌గోముల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన గిరి

**పూడూరు, మే 24, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చెన్‌గోముల్ ఎస్ఐగా గిరి బుధవారం పదవీ బాధ్యతలను చేపట్టారు.గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ భీంకుమార్ సెలవుపై వెళ్లగా,పరిగి ఎస్ఐ విఠల్‌రెడ్డి ఇంతవరకు చెన్‌గోముల్ ఇంచార్జ్ ఎస్ఐగా కొనసాగారు.అయితే కుల్కచర్ల ఎస్ఐగా పనిచేస్తున్న గిరిని చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేయగా,ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన ఇక్కడ పదవీ బాధ్యతలు చేపట్టారు.

## జడ్చర్ల మహాసభకు తరలిరండి : హరినాథ్‌రెడ్డి

**కొత్తూర్, మే 24, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపడుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జడ్చర్లకు చేరుకుంది. ఈయాత్ర 850s లోమీటర్ల పూర్తయిందని రెండవ మహాసభను గురువారం జడ్చర్లలో భారీ ఎత్తున్న నిర్వహిస్తున్నట్లు కొత్తూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్‌రెడ్డి వెల్లడించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....కొత్తూర్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు భారీగా సభకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఇట్టి మాసభకు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, తెలంగాణ ఇంచార్జీ మాణిక్‌రావ్ థాక్రే రావడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను అడుగడుగున ఎండగడుతూ సాగుతున్న పాదయాత్రకు అదు భ్తమైన స్పందన లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, కొత్తూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అనంతయ్య, ఆంజనేయులు, చిల్కమర్రి నర్సింలు, పాశం కృష్ణ, పాశం మహేష్, శ్రీకాంత్, రాణాప్రతాప్, రాజు, బాలు తదితరులు ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ కౌన్సిలర్ శోభారాణి


ఆర్ఆర్ఆర్‌పై అవగాహన కల్పిస్తున్న కౌన్సిల్. అధికారులు

**తాండూరు, మే 24, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తాండూరు మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ శోభారాణి తెలిపారు. మేరీ లైఫ్, మేరా స్వచ్ఛ షహేర్ కార్యాక్రమంలో భాగంగా మంగళవారం 15వ వార్డులో వార్డు కౌన్సిలర్ శోభారాణి ఆద్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వార్డులో ప్రజలు ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు తడి, పొడి చెత్తను వేరు వేరుగా అందించాలని.. రియూజ్, రెడ్యూస్, రీసైకిల్(ఆర్ఆర్ఆర్)పై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమేష్, ఎన్విరాల్ మెంట్ ఇంజనీర్ ప్రవీణ్‌కుమార్, సిఒ రాజేశ్వరీ, ఆర్పీలు, మున్సిపల్ జవాన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కులస్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

**తాండూరు, మే 24, ప్రభాతవార్త :** వడ్డెర కులస్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని వడ్డెర కులస్థుల సమితి తాండూరు ఇంచార్జ్ కొండాపూర్ శాంతుకుమార్, గిరిజారాపురం రాఘవేందర్‌లు డిమాండ్ చేశారు. బుధవారం ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంల ఏర్పాడిన నాటి నుండి ప్రభుత్వం వడ్డెర కులస్థులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇటీవల ప్రభుత్వం కుల వృత్తులకు ప్రకటించిన ఆర్థిక సహాయం వంటి పథకాలలో వడ్డెర కులస్థులను విస్మరించడం పట్ల రాష్ట్రంలోనిసుమారు 30లక్షల మంది వడ్డెర్ల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. తాండూరు నియోజకవర్గంలో అత్యధికంగా వివిధ వృత్తి పనులలో కార్మికులుగా పనిచేసేంది వడ్డెర కులస్థులేనని గుర్తు చేశారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే గుర్తించాలని అన్నారు. వడ్డెర కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని, వడ్డెర కులస్థులకు ప్రభుత్వం నుండి న్యాయం జరిగేలా చూడాలని వారు డిమాండ్ చేశారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషి చేయాలి

### యంపిపి టి.అనురాధరమేష్


సమావేశంలో మాట్లాడుతున్న యంపిపి టి.అనురాధరమేష్

**పెద్దేముల్, మే 24, ప్రభాతవార్త:** బాల్య వివాహల నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని యంపిపి టి.అనురాధరమేష్ అన్నారు.బాల్య వివాహల నిర్మూలనలో భాగంగా బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి యంపిపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యంపిపి అనురాధ మాట్లాడుతూ బాల్య వివాహలను రూపుమాపేందుకు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. బాల్య వివాహల వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. బాల్య వివాహల నిర్మూలనలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, చైల్డ్‌లైన్ ప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, యంపిడిఓ లక్ష్మప్ప, ఐసిపిఎస్ జిల్లా ప్రొటెక్షన్ అధికారి శ్రీకాంత్, ఎస్ఐ విద్యాచరణ్‌రెడ్డి, ఏపిఓ లక్ష్మి, అంగన్‌వాడి సూపర్‌వైజర్స్ రాణి,మీనాక్షి, చైల్డ్‌లైన్ ప్రతినిధి నర్సిములు గౌడ్,ఐకేపి ఎపిఎం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలలో టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీలు


ఘట్‌కేసర్‌లో మందుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

**ఘట్‌కేసర్, మే 24, ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించకుండా అక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని వ్యవసాయ సహాయ సంచాలకులు సుధాకర్‌బాబు స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మండలంలోని కార్తీకేయ సీడ్స్ కంపెనీలో రాష్ట్రస్థాయి విత్తన టాస్క్‌ఫోర్స్ తనిఖీలు నిర్వహించారు. బుధవారం ఘట్‌కేసర్‌లోని మందులు దుకాణాలలో అధికారులు తనిఖీలు జరిపారు. విత్తనాల నాణ్యత, విత్తనాలు, మందుల నిల్వలపై అధికారులు ఆరా తీశారు. విత్తనాల నిల్వ రిజిస్టర్లు, సరఫరా అవుతున్న విత్తనాల నాణ్యతకు సంబంధించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ జేమ్స్‌బాబు, సర్టిఫికేషన్ అధికారి మహేశ్‌బాబు, ఘట్‌కేసర్ మండల వ్యవసాయాధికారి ఎంఏ.బాసిత్, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారుల ప్రోత్సాహానికి నిరంతరం కృషి: ఎంపిపి

### -సీఎం కప్ పోటీల విజేతలకు సన్మానం

**ఘట్‌కేసర్, మే 24, ప్రభాతవార్త:** క్రీడల్లో రాణించడం ద్వారా సమాజంలో గుర్తింపు వచ్చి స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ సమావేశపు హాలులో బుధవారం సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు సన్మానం చేశారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్‌లో జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఆయన అభినందించి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈసందర్భంగా పిఇటీ తిరుమల్‌రెడ్డితో పాటు శిక్షకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, బింగి యుగంధర్‌గౌడ్‌లను సన్మానించారు. చౌదరిగూడలో క్రీడాకారుల కోసం వైఎస్‌రెడ్డి ట్రస్టు ద్వారా రూ.4 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. మండలంలో ఎక్కడ క్రీడలు జరిగినా తన వంతు సహకారం అందిస్తామని, ఘట్‌కేసర్ క్రీడాకారులు ఈనెల 18 నుంచి 30 వరకు జరిగే సీఎం కప్‌లో మొదటి స్థానం పొంది గుర్తింపు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ఎంపిఓ నందకిషోర్, ఎస్ఐ గ్యానేందర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు గట్టగళ్ల రవి, కొమ్మిడి శోభారాణి, ఉపసర్పంచులు ఉప్పు లింగేశ్వరరావు, మాయ నరేశ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, వార్డుసభ్యులు చుక్కల రాంచందర్, నాయకులు ఎర్రోళ్ల మురళీ, ముంత నర్సింహ్మా, బసవరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆహ్వానం అందజేస్తున్న ఎమ్మెల్యే, కుటుంబసభ్యులు

## నూతన గృహ ప్రవేశానికి రావాలి : ఎమ్మెల్యే

**తాండూరు, మే 24, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి తాండూరు పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇంటి గృహ ప్రవేశానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆహ్వానించారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తన తండ్రి సీనియర్ నాయకులు విఠల్‌రెడ్డి, జెడ్పిటీసీ ప్రమోదిని రెడ్డి, యువ నాయకులు రితేష్‌రెడ్డి తదితరులతో కలిసి బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన గృహ ప్రవేశ ఆహ్వాన పత్రికను స్వయంగా ముఖ్యమంత్రికి అందజేశారు. జూన్ 7న తాండూరులో జరగనున్న శుభకార్యానికి తప్పక రావాలని కోరారు.

## డబిల్‌పూర్ సర్పంచ్ గీతా భాగ్యరెడ్డికి సన్మానం


సర్పంచ్ గీతా భాగ్యరెడ్డిని సన్మానిస్తున్న ఎంపిపి, జడ్పిటిసి

**మేడ్చల్, మే 24. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామ పంచాయతీకి జిల్లా ఉత్తమ బయో డైవర్సిటీ అవార్డు దక్కిం చుకున్నందుకు గాను ఆ గ్రామ సర్పంచ్ గీతా భాగ్యరెడ్డిని మేడ్చల్ ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, ఎంపిడిఓ పద్మావతి తదితరులు శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు.వైస్ ఎంపిపి వెంకటేష్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు ఉపసర్పంచ్‌గా సురేష్


ఉపసర్పంచ్‌గా ఎన్నికైన సురేష్‌ను సన్మానిస్తున్న సభ్యులు

**పెద్దేముల్, మే 24, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం ఇందూరు గ్రామ ఉపసర్పంచ్‌గా సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంతకు ముందు ఉపసర్పంచ్‌గా ఉన్న లాలప్ప గత నెలలో మృతిచెందడంతో బుదవారం ఎన్నిక నిర్వహించారు. జాయింట్ చెక్ పవర్ కోసం డిపిఓ తరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు యంపిఓ సుష్మ సమక్షంలో సర్పంచ్ పద్మ అధ్యక్షతన సురేష్ ( 8వ వార్డు మెంబర్) ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. సురేష్, పెంటమ్మ ఉపసర్పంచ్ స్థానానికి పోటిపడగా 5 మంది వార్డు సభ్యులలో సురేష్‌కు ముగ్గురు మద్దతు ప్రకటించగా నూతన ఉపసర్పంచ్‌గా ( జాయింట్ చెక్‌పవర్ )గెలుపొందారు. నూతన ఉపసర్పంచ్‌గా ఎన్నికైన సురేష్‌కు సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామస్థులు అభినందనలు తెలుపుతు ఘనంగా సన్మానించారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### ఇన్‌స్పెక్టర్, మండల వ్యవసాయ అధికారి గౌతమ్



డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న అధికారి గౌతమ్

**మాడుగుల, మే 24, ప్రభాతవార్త:** మాడుగుల మండల కేంద్రంలోని బుధవారం నాడు పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ మరియు మండల వ్యవసాయ అధికారి గౌతమ్ ఆధ్వర్యంలో విత్తనాల డీలర్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మరాదని, లైసెన్స్ లేనివారు షాపులు నడపరాదని ఒకవేళ లైసెన్స్ డేటు పూర్తి అయితే వెంటనే రెన్యూవల్ చేయాలని, స్టాక్‌రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, అమ్మిన విత్తనాల మొక్క వివరాలను బుక్‌లో అప్డేట్ చేయా లని, క్యాష్‌బుక్‌లో రైతుల సంతకం తీసుకోవాలని అతనికి రిసిప్ట్ కూడా ఇవ్వాలని, అలాగే పర్మిషన్‌ఉండే రూమ్‌లోనే తప్ప వేరే చోట విత్తనాలను స్టోర్ చేయకూడదని అన్నారు. గ్రామాల్లో లైసెన్స్ లేకుండా విత్తనాలు, పురుగు మందులను విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విత్తనాల డీలర్లు, వ్యవసాయ దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా మహేందర్‌రెడ్డి

### -ఐటీకారిడార్‌కు సీఐ అశోక్‌రెడ్డి బదిలీ

**ఘట్‌కేసర్, మే 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.మహేందర్‌రెడ్డిని సీపీ బదిలీ చేశారు. ఈమేరకు రాచకొండ సీపీ డిఎస్.చౌహాన్ పలువురు ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ నుంచి ఎం.మహే ందర్‌రెడ్డిని ఘట్‌కేసర్‌కు బదిలీ చేయగా ఇక్కడి గత 8 నెలలుగా విధులు నిర్వహిస్తున్న వి.అశోక్‌రెడ్డిని పోచారం ఐటీకారిడార్ నూతన పీఎస్ ఎస్‌హెచ్ఓగా బదిలీ చేశారు. కాగా సీఐ మహేందర్‌రెడ్డి ఘట్‌కేసర్‌లో ఇంకా బాధ్యతలు చేపట్టలేదు. పోచారం ఐటీ కారిడార్ పేరుతో ప్రభుత్వం నూతన పోలీస్‌స్టేషన్‌ను మంజూరు చేసినప్పటికి భవనం లేకపోవడంతో పీఎస్ ఆవరణ ఏర్పాటు కోసం సీఐ అశోక్‌రెడ్డి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ నుంచి పలు గ్రామాలు, కాలనీలను విభజించి పోచారం ఐటీకారిడార్ పీఎస్‌కు బదలాయించారు. కాగా జూన్ 2న పోచారం ఐటీ కారిడార్ నూతన పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదానం

**శామీర్‌పేట, మే 24, ప్రభాతవార్త**

ఉప్పరిపల్లి గ్రామంలోని శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఉప్పరిపల్లి గ్రామంలో నిర్మించిన శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత దాతలు వేణుగోపాల్‌రాజు–సర్వస్వతి దంపతులు, సభ్యులు తనూజ, రామ్‌దీపక్‌వర్మ, సింధూర, రిషి, వన్య, (డోమోస్) దొంగల మైసమ్మ ఆలయ సమీపం వాస్తవ్యులు అని వీరి సహకారంతో అమ్మవారి శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందని శ్రీపెద్దమ్మ తల్లి ఆలయ సేవా సమితి వారు పేర్కొన్నారు. ఉప్పరిపల్లి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


మహార్యాలీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న లింగాయత్ బాధ్యులు

## బెల్లాపూర్‌లో మహార్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

**మనూర్, మే 24, ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారం కోసం జూన్ 4వ తేదీన హైదరాబాద్‌లోని నాంపల్లిలోగల ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే మహార్యాలీని జయప్రదం చేయాలంటూ వీరశైవ లింగాయత్ బాధ్యులు బుధవారం బెల్లాపూర్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. బెల్లాపూర్‌లో లింగాయత్ సమాజ్ బాధ్యులు గోడ పత్రికలను ఆవిష్కరించడంతో పాటు ప్రధాన కూడళ్లలో గోడపత్రికను అంటించారు. వీరశైవులను ఓబిసిగా ప్రకటించడం, ఢిల్లీలో నిర్మించిన కొత్త పార్లమెంట్ భవనానికి అనుభవ మండపం అని నామకరణం చేయడం, అందరివాడు మహాత్మా బసవేశ్వరుడి సూక్తులను దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కెజి నుంచి పిజి వరకు పాఠ్య పుస్తకాల్లో ప్రచురించడం, పేద లింగాయత్‌ల ఉన్నతికి ఆర్థిక సహకారంతో లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలాంటి డిమాండ్‌లతో మహార్యాలీని నిర్వహిస్తున్నట్లు బాధ్యులు చెప్పారు. కార్యక్రమంలో బిరదర్ నగేష్, బసవరాజ్, మైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

**రామచంద్రాపురం, మే 24, ప్రభాతవార్త:** శ్రీసీతారాముల నామస్మరణతో మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం బుధవారం వైభవంగా కొనసాగింది. జేష్టమాసం పునర్వసు నక్షత్రం సందర్భాన్ని పురస్కరించుకుని భెల్ ఎంఐజీ కాలనీలోగల రామాలయంలో సీతారాముల కళ్యాణవేడుకల్లో భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధురెడ్డి భర్త ఆదర్శ్‌రెడ్డితో కలిసి కళ్యాణంలో పాల్గొన్నారు. ఆలయంలో మూల మూర్తులకు పూజలు నిర్వహించి దేవాలయలోని కళ్యాణ మండపంలో ఉత్సవ విగ్రహాలకు వేదపండితులు మంత్రాలు ఉచ్చరిస్తుండగా సీతా రాముల పరిణయం కనుల పండువగా కొనసాగింది. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవాలయ అధ్యక్షులు భీమ్‌రెడ్డి, కమిటి సభ్యులు శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకట్‌రావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు రైతుల సమస్యలు పరిష్కరిస్తాం


చెరుకు పంటను పరిశీలిస్తున్న మాగి చక్కర కర్మాగారం ఎండీ సరితరెడ్డి

**మనూర్, మే 24, ప్రభాతవార్త:** చెరుకు రైతుల సమస్యలను పరిష్కరిస్తామని మాగి చక్కర కర్మాగార ఎండి సరితరెడ్డి అన్నారు. బుధవారం బెల్లాపూర్ గ్రామంలో చెరుకు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సరితరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరగాకాకుండా ఇప్పటినుంచి చెరుకును కర్మాగారానికి నెలరోజుల్లోనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులను క్రెడిట్ చేస్తామన్నారు. కర్మాగారం నుంచి వచ్చే ఎరువులు సమయానికి రావడంలేదని, చెరుకు నరికిన సమయానికి తీసుకోకపోతుండటంతో దిగుబడి తగ్గుతోందని రైతులు ఎండి దృష్టికి తీసుకరాగా స్పందించిన ఎండి సరితరెడ్డి ఇక నుంచి అలాంటి సమస్యలు ఉండవని రైతులకు భరోసా కల్పించారు. మాగి కర్మాగారానికి మనూర్ మండలం నుంచి 10 శాతం చెరుకు వస్తోందన్నారు. అధిక దిగుబడి సాధించేలా నూతన పద్ధతులను పాటించాలని ఆమె సూచించారు. అంతకుముందు రైతులు సాగు చేస్తున్న చెరుకు పంటలను సరితరెడ్డి రైతులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కర్మాగారం జనరల్ మేనేజర్ వెంగల్‌రెడ్డి, అధ్యక్షులు శంకర్‌రావు, ఉపాధ్యక్షులు వేణుగోపాల్‌రావు, రైతులు ఉన్నారు.

## మోడల్ స్కూల్‌లో 6వ తరగతి అడ్మిషన్లు ప్రారంభం

**రామచంద్రాపురం, మే 24, ప్రభాతవార్త:** మండలంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల తెలంగాణ మోడల్ స్కూల్‌లో 2023-23 విద్యాసంవత్సరంలో 6వ తరగతిలో విద్యను అందుకునేందుకు అడ్మిషన్లు ప్రారంభం అయినట్లు ప్రిన్సిపాల్ ఎ.రాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6వ తరగతిలో విద్యను ఆర్జించేందుకు ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు ఒరిజినల్ రికార్డ్ షీట్, టిసి, 5వ తగగతి బోనాఫయిడ్ సర్టిఫికెట్ల ఫోటోకాపీలు, కలు ధృవీకరణ పత్రం, విద్యార్థి తల్లిదండ్రుల ఆదార్ కార్డు జిరాక్స్, ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రింట్ అవుట్, తహసీల్దార్ జారీ చేసిన ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ (8లక్షలవరకు వార్షిక ఆదాయం కలిగిన ఓసి విద్యార్థులు) పత్రాలను సమర్పించాలని సూచించారు. ఈ నెల 25 నుంచి 31 వరకు అడ్మిషన్ ప్రక్రీయను పూర్తి చేయనున్నట్లు ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ వివరించారు.

## రెవెన్యూ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**- తెలంగాణ రాష్ట్ర ట్రెస్సా అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి**


తహసీల్దార్‌తో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర ట్రెస్సా ప్రతినిధులు

**గుమ్మడిదల, మే 24, ప్రభాతవార్త:** తహసీల్దార్ కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర ట్రెస్సా అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, సెక్రెటరీ గౌతమ్‌కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉన్నత పదవులకోసం గురించి కులంకషంగా మాట్లాడి ఎలా ఇస్తారనేది దాని గురించి వివరంగా వివరించారు. రెవెన్యూ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ కమలాకర్ రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఇస్మాయిల్, వీఆర్ఏలు అన్నపూర్ణ, రమాదేవి, శివలక్ష్మీ, మహంకాళి, మహేష్, పాపారాయుడు, నాగేష్, సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్ పిహెచ్‌సిలో జన ఆరోగ్య సమితి సమావేశం

**న్యాల్‌కల్, మే 24, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. జన ఆరోగ్య సమితికై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన పద్ధతులపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు శ్వేత ప్రియ, సూపర్‌వైజర్ మార్త, బిఆర్ఎస్ నాయకులు మఠం శివస్వామి, పడకంటి శ్రీశైలం, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.


జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ఎంపిపి


మాట్లాడుతున్న ఎంపిపి ప్రియాంక రెడ్డి

**జహీరాబాద్(మొగుడంపల్లి), మే 24, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి అధ్యక్షులు ప్రియాంకరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియంకరెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు మండల సభ దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాయిపల్లితండాలో కరెంటు సమస్యల మూలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామానికి సింగ్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్థంభాలను ఏర్పాటుచేయాలని సర్పంచ్ సూచించారు. గోపన్‌పల్లి గ్రామంలో దెబ్బతిన్న కానా బ్రిడ్జి స్థానంలో నూతన కానాను నిర్మించాలని కో-ఆప్షన్ సభ్యులు జమహర్ఖద్ పటేల్ పేర్కొన్నారు. ఉపాధి హామి పథకంలో చేపట్టిన పనులకు వెంటనే బిల్లులు విడుదల చేయాలని పలువురు సర్పంచ్‌లు తెలిపారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సీతారాం మాట్లాడుతూ మన్నాపూర్, గోపన్‌పల్లి సబ్ సెంటర్‌లకు నూతనంగా వైద్యాధికారులు వచ్చారని పేర్కొన్నారు. ఎంపిడిఓ మహేశ్ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్య విత్తనాలను సమాయానికి అందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపర్చుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం తమ అదుపులో ఉంటుందని గుర్తు చేశారు కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు అరుణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్‌గా గొర్రె వెంకట్‌రెడ్డి అర్హులు ఎలా అవుతారు ?

**-ఆత్మ కమిటీ డైరెక్టర్ వంజరి కొండల్ సూటి ప్రశ్న**

**శివ్వంపేట, మే 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నియోజక వర్గాల్లో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గం ఆత్మకమిటీ చైర్మన్‌గా గుండ్లపల్లి గ్రామానికి చెందిన గొర్రె వెంకట్‌రెడ్డి నియామకం చెల్లదని, ఇప్పటికీ ప్రమాణ స్వీకారం చేయలేదని, అతన్ని చైర్మన్‌గా రద్దు చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత, ఆత్మ కమిటీ డైరెక్టర్ వంజరి కొండల్ బుధవారం శివ్వంపేటలో విలేకరులతో మాట్లాడుతూ స్పష్టం చేశారు. రాజకీయాలను అడ్డుపెట్టుకొని చైర్మన్‌గా చలామణి అవుతూ వేదికలపై కూర్చోపెట్టడం సమంజసం కాదన్నారు. అతనికి చైర్మన్‌గా అర్హత లేదని ఆయన ఆరోపించారు. వివిధ పార్టీలలో నాయకుడిగా పేరు చెపుపకుంటూ కాలం గడుపుతున్న ఘనత గొర్రె వెంకట్‌రెడ్డికి చెల్లిందన్నారు. నేను అను వంజరి కొండల్‌గా ఎమ్మెల్యేతో పాటు పార్టీ అధిష్టానం వద్ద మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నానని, ఇలాంటి ఆపద్ధర్మ వ్యక్తులను చైర్మన్‌గా చేయడం వల్ల రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. అన్ని మండలాల్లో ఎటువంటి వేదికలపై గొర్రె వెంకట్‌రెడ్డిని ఆహ్వానించవద్దని ఆయన స్పష్టం చేశారు.

## ఉపాధి హామీతో ప్రజలకు మేలు


నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న జిల్లా అంబుడ్స్ మెన్ ప్రభాకర్

**పెద్దశంకరంపేట, మే 24 ప్రభాతవార్త:** ఉపాధి హామీ పనులతో ప్రజలకు మేలు జరుగుతుందని జిల్లా అంబుడ్స్‌మెన్ ప్రభాకర్ అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటతో పాటు మండల పరిధిలోని మల్కాపూర్, శివాయిపల్లి, మాడ్చెట్‌పల్లి తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పనులతో పాటు ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులను పరిశీలించారు. కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ కూలీ డబ్బులను వెంట వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని, నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుధాకర్, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, మే 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉట్పల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఏ గ్రామాల్లోనూ అభివృద్ధి మచ్చుకైనా కానవచ్చేది కాదని, బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పనులతో దూసుపోతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగారెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు సంజీవ్ యాదవ్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## గన్ని బ్యాగుల కొరతతో రోడ్డెక్కిన రైతులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గన్నిబ్యాగుల కొరతతో పత్తి మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు ఆగిహించి బుధవారం కరీంనగర్ హైదరాబాద్ రోడ్డు ఆందోళనకు దిగారు. రైతులు రోడ్డుపై బైటాయించడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు అవేదన వ్యక్తం చేశారు. గన్ని బ్యాగులు తెప్పించి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రైతుల వద్దకు చేరుకుని గన్ని బ్యాగులు తెప్పించి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని నచ్చచెప్పి అందోళన శాంతింపజేశారు.


కరీంనగర్-హైదరాబాద్ రహదారిపై ఆందోళన చేస్తున్న రైతులు


రైతులకు జీలుగ విత్తనాలను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం : ఎమ్మెల్యే

**పెద్దశంకరంపేట, మే24 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పచ్చి రొట్టె జీలుగు విత్తనాలను 65 శాతం సబ్సిడీపై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ పచ్చిరొట్టె జీలుగను సాగుచేయడం వల్ల భూసారం కాపాడుకోవచ్చన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, మండల రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, వ్యవసాయ అధికారి రాజేష్‌కుమార్, స్వాతి, మమత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిఓ రమేష్‌బాబు బదిలీ

**జహీరాబాద్, మే 24, ప్రభాతవార్త:** జహీరాబాద్ డివిజన్ ఆర్‌డిఓ రమష్ బాబు బదిలీ అయ్యారు. రమేష్‌బాబును జహీరాబాద్ నుంచి బదిలీ చేస్తూ రాష్ట్ర రెవిన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీచేశారు. రమేష్ బాబును సిద్దిపేట ఆర్‌డిఓగా బదిలీ చేశారు. సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్ ఆర్‌డిఓగా విధులు నిర్వహిస్తున్న కె వెంకటరెడ్డిని జహీరాబాద్‌కు బదిలీ చేశారు. జహీరాబాద్ ఆర్‌డిఓగా రమేష్ బాబు గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని దీర్ఘకాలంగా పనిచేసిన అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమీషనన ఆదేశాల మేరకు జహీరాబాద్ నుంచి రమేష్‌బాబును బదిలీ చేసినట్లు తెలుస్తోంది.

## ఆపదలో ఉన్నవారిని తప్పకుండా ఆదుకుంటా

**- జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త**

**శివ్వంపేట, మే 24 ప్రభాతవార్త:** మండలంలోని ఏ గ్రామంలోనైనా అన్నితానై కుల మతాలకు అతీతంగా రాజకీయాలను దూరంగా పెట్టి ఆపదలో ఉన్న వారిని తప్పకుండా ఆదుకుంటానని జిల్లా పరిషత్ ప్రణాళిక సంఘం సభ్యులు, స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త అన్నారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా తన కష్టార్జితంతో సంపాదించిన ఆస్తుల్లో భాగంగా ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయాల కోసమే ఖర్చు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాత్రంభవళ్లు ప్రజలు తన దగ్గరకు వచ్చినా కాదనకుండా తోచినంత విధంగా వెంటనే స్పందించి సహాయం అందజేస్తున్నానని ఆయనన్నారు. అదే తనకు దేవుళ్లు అందించిన సంకల్పంగా భావిస్తున్నట్లు మహేష్‌గుప్త అంటున్నారు. ఎవరనో కాదనకుండా ప్రతి రోజు గ్రామాలకు వెళ్తూ ఆర్థిక సహాయాలు అందిస్తున్నానని ఆయన అన్నారు. ప్రజలందరూ తన వెంట ఉన్నారనే భావన తనలో ఉందని, వారు కూడా మహేష్‌గుప్తను వారి గుండెల్లో దాచుకుంటున్నారనే విషయం ప్రతి రోజు తనకు ఆలోచన వస్తుందన్నారు. బుధవారం మండల కేంద్రంలో నివాసముంటున్న నాను తండాకు చెందిన బుచ్చానాయక్‌కు 5 వేల రూపాలయ ఆర్థిక సహాయం అందజేశారు. అకాల వర్షానికి ఇళ్లు కోల్పోయిన సిత్య తండాకు చెందిన చందునాయక్ ఇంటికి వెళ్లి 5 వేల రూపాలయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచి ధనవాత్ కిషన్ నాయక్, గ్రామ కమిటీ సభ్యులు మోహన్ నాయక్, సురేష్ నాయక్, ఖదీర్, తండా ఆవసులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ కార్యకర్త ఉదయ్ కుమార్, చందనల యువ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మవెంకటేష్, ఉప సర్పచుల ఫోరం అధ్యక్షులు ఎం. నవీన్, వార్డు సభ్యులు వంజరి కొండల్, పోచాగౌడ్, నాయకులు ముద్దగళ్ల రాజు, ఖదీర్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## బీమా చెక్కు అందించిన ఎమ్మెల్యే

**కంగ్టి, మే 24, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వ గల వ్యక్తి మృతి చెందడటంతో నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి నామినికి 2లక్షల చెక్కును అందచేశారు. మండలంలోని రామ్‌తీర్థం గ్రామానికి చెందిన గ్రామ ఉప సర్పంచ్ బి జ్ఞానేశ్వర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జ్ఞానేశ్వర్‌కు బిఆర్ఎస్‌లో సభ్యత్వం ఉండటంతో పార్టీ నుంచి 2 లక్షల రూపాయల భీమా చెక్కును ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో బోర్గి సర్పంచ్ గజనంద, సంజీవ్, రామతీర్థం సర్పంచ్ శరణప్ప, నాకులు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుకా ఎల్లమ్మదేవి జమదగ్నిల కళ్యాణం


రేణుక ఎల్లమ్మదేవి, జమదగ్నిల కళ్యాణం నిర్వహిస్తున్న పురోహితులు భక్తులు తదితరులు

**నర్సాపూర్, మే 24, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీరేణుకా ఎల్లమ్మ దేవి ఆలయ 12వ వార్షికోత్సవ ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. వార్షికోత్సవాలకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని గౌడ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. శ్రీరేణుక ఎల్లమ్మదేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని, మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. శ్రీరేణుక ఎల్లమ్మ దేవి వార్షికోత్సవాల్లో బాగంగా బుధవారం ఉదయం విఘ్నేశ్వరపూజ, పుణ్యావాచనమ్, రుత్విగ్వరణము, ధ్వజారోహణము, వాస్తు నవగ్రహ మంటపారాధన, అగ్ని ప్రతిష్ట, అమ్మవారికి మహాజలాబిషేకం, మధ్యాహ్నం శ్రీరేణుకా ఎల్లమ్మ దేవి జమదగ్నిల కళ్యాణం కన్నుల పండుగా పండితుల వేద మంత్రాల మధ్యన ఈ కళ్యాణం జరిగింది. అయితే సాయంత్రం నర్సాపూర్ పట్టణ వీధుల్లో శ్రీరేణుకా ఎల్లమ్మ దేవి ఊరేగింపు నిర్వహించారు. పట్టణమంతా అమ్మవారిని ఊరేగిస్తుండగా ప్రజలు ఎంతోఆసక్తిగా తిలకించారు. అయితే రెండవ రోజు గురువారం సాయంత్రం అమ్మవారికి బోనాల ఊరేగింపును నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని, మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డిలతోపాటు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్ మాజి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనసూయఅశోక్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మాజీ జడ్‌పిటీసి మాధవి జగదీశ్వర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, కౌడిపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులుసార రామాగౌడ్, నర్సాపూర్ గౌడ సంఘం నాయకులు అశోక్ గౌడ్, ఆంజనేయులుగౌడ్, అంతారం వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, యాదాగౌడ్, సుభాష్‌గౌడ్, పెద్ద రమేశ్ గౌడ్, రాంచందర్‌గౌడ్, శ్యాం సుందర్‌గౌడ్, పత్యంగౌడ్, సత్యనారాయణగౌడ్, చిన్న రమేశ్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణాగౌడ్, వెంకట్‌నాగేందర్‌గౌడ్, రామస్వామిగౌడ్, వెంకటస్వామిగౌడ్, రామకృష్ణగౌడ్, రాకేశ్‌గౌడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ రామకృష్ణరెడ్డి

## గంజాయి సాగు చేస్తే చర్యలు తప్పవు : సిఐ

**మనూర్, మే 24, ప్రభాతవార్త:** రైతులు తాము పండిస్తున్న పంట్లో అంతర్ పంటగా గంజాయిని సాగుచేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ రామకృష్ణరెడ్డి హెచ్చరించారు. బుధవారం మనూర్‌లోని పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ లక్ష్మణ్‌తో కలిసి మాట్లాడుతూ జూన్ మాసంలో రైతులు పంటల సాగు సమయంలో అక్రమంగా గంజాయి సాగుచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. గంజాయి సాగు చేసిన రైతులకు ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు ఆపేడయం జరుగుతుందని గుర్తు చేశారు. కౌలు తీసుకున్న రైతులు తమ భూమిలో ఏం పంటలను సాగు చేస్తున్నారో తెలుసుకోవాల్సిన అవసరం రైతులపై ఉందని గుర్తు చేశారు. గంజాయిని సాగు చేసే రైతుల వివరాలను పోలీసు ఠాణాకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా పెడతామని సూచించారు.

## ఆర్ఆర్ఆర్ క్యాంప్ ప్రారంభం


మహిళా సమాఖ్యభవనంలో ఆర్ఆర్ఆర్‌క్యాంప్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, మే 24, ప్రభాతవార్త:** మండలంలోని తెల్లాపూర్ మహిళా సమాఖ్య భవనంలో బుధవారం రెడ్యూస్ రీయూజ్ రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) క్యాంప్‌ను మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ రాములుగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములుగౌడ్ మాట్లాడుతూ మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ పెహర్‌లో భాగంగా ఈ నెల 20వ తేదీన పట్టణంలోని 17 వార్డులలో ఆర్ఆర్ఆర్ కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. జూన్ 5వ తేదే వరకు క్యాంప్‌లు కొనసాగుతాయని, అందుకు వార్డుకు సంబంధించిన వార్డు అధికారి, ఆర్‌పిలు బాధ్యత వహిస్తారన్నారు. తమ ఇండ్లలో ఉన్న పాత సామాన్లు బట్టలు, పుస్తకాలు, సీసాలు, కాగితాలు తదితర వస్తువులను ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరరకు ఇంటి వద్దకు వచ్చే ఆర్ఆర్ఆర్ సిబ్బందికి అందివాలని, రోడ్లపై వృదాగా పారేయకూడదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పట్లోళ్ల రవీందర్‌రెడిన, ఒగ్గు సుచరిత కొమురయ్య, శ్రీశైలం యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం పట్ల హర్షం


ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న చింత ప్రభాకర్

**సంగారెడ్డి మున్సిపాలిటి మే 24,ప్రభాతవార్త:** సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ అసుపత్రిలో 37మంది అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నియామకం పట్ల రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మేన్ చింతా ప్రభాకర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నూతన నియామకాలకు కృషి చేసిన ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు, మంత్రి హరీష్‌రావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల నిర్ణయంతో జిల్లాలోని ప్రజలకు మరిన్ని మైరుగైన వైద్య సేవలు లభిస్తాయని అన్నారు. హైదరాబాద్‌లో మంత్రి హరీష్‌రావు నూతన అసిస్టెంట్ ప్రొఫెసర్‌లకు నియామక పత్రాలు అందజేశారని గుర్తు చేశారు. సంగారెడ్డి జిల్లాపై ప్రత్యేక శ్రద్ధతో కృషిచేస్తున్న సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ చెప్పారు.

## గౌడ కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తా

**-గౌడ సంఘం మండల అధ్యక్షుడు రవీందర్‌గౌడ్**

**శివ్వంపేట, మే 24 ప్రభాతవార్త:** మండలంలోని గౌడ ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తానని గౌడ సంఘం మండల అధ్యక్షుడు కొడకంచి రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని అప్పజెప్పడం పట్ల వమ్ము చేయకుండా అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. గీతాకార్మికుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కూడా పూర్తి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాలతో పాటు గౌడ కుల వర్గం కూడా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. తనను నియమించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు రవీందర్‌గౌడ్ తెలిపారు. గౌడ సంఘం మండలశాఖ అధ్యక్షులుగా ఎన్నికైన కె.రవీందర్‌గౌడ్‌ను శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మాజీ సర్పంచి పులి మామిడి స్రవంతి నవీన్‌కుమార్‌గుప్త, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అనుచరులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగం విజయ వెంకటేష్, నాయకులు వారాల గణేష్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యులు గోవింద్ నాయక్, కమలయ్య గారి వెంకటేష్, ఈశ్వర్ నాయక్, ఇసారపు రాజుగౌడ్, దానబోయిన కృష్ణ, ఇసుగారి నర్సింలు, ఇసుగారి అరుణ్, వజ్జ నాగేష్ ఉన్నారు.


రవీందర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఎంపిపి హరికృష్ణ, నవీన్‌గుప్త

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**పాపన్నపేట, మే 24 ప్రభాతవార్త :** కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పొడిచన్‌పల్లి తండా శివారులో బుధవారం జరిగింది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం...పొడిచన్‌పల్లి గ్రామానికి చెందిన ఎరుకల దుర్గయ్య(60) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడన్నారు. మంగళవారం రాత్రి ఇంట్లో భార్య, భర్తల మధ్య గొడవ చోటుచేసుకుంది. అదే రాత్రి దుర్గయ్య ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయాడన్నారు. బంధువుల వద్దకు వెళ్లి ఉండొచ్చని కుటుంబ సభ్యులు దుర్గయ్య కోసం వాకాబు చేయలేదు. బుధవారం పొడిచన్‌పల్లి తండా శివారులో చెట్టుకు ఉరిపెట్టుకుని మృతి చెందిన వ్యక్తిని గమనించిన స్థానికులు మృతుడు దుర్గయ్యగా గుర్తించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి భార్య సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ వివరించారు.